గుట్టలో వైభవంగా నిత్యోత్సవాలు

యాదగిరిగుట్ట అనుబంధ శివాలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న శివాలయ ప్రధానార్చకుడు గౌరీభట్ల నర్సింహరాములుశర్మ

యాదగిరిగుట్ట, అక్టోబర్ 22 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో లక్ష్మీనరసింహుల నిత్యోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో స్వామిని మేల్కొల్పిన అర్చకులు తిరువారాధన నిర్వహించి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామి వారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన చేపట్టారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులకు నిర్వహించే సువర్ణ పుష్పార్చన, వేదాశీర్వచనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బంగారు పుష్పాలతో ఉత్సవమూర్తిని అర్చించారు. ఉదయం స్వామి వారికి సుదర్శన నారసింహ హోమం నిర్వహించిన అర్చకులు కల్యాణమూర్తులకు గజవాహన సేవ నిర్వహించారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో తూర్పునకు అభిముఖంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణోత్సవం జరిపించారు. సుమారు గంటన్నర పాటు సాగిన వేడుకల్లో భక్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య తిరుకల్యాణోత్సవం, సువర్ణ పుష్పార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు తిరువీధి సేవోత్సవం, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. సెలవు దినం కావడంతో స్వామి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ వీధులు, ప్రసాద విక్రయశాలలో సందడిగా మారింది. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు ఘనంగా నిర్వహించారు. అన్ని విభాగాలు కలుపుకొని స్వామి వారి ఖజానాకు రూ.22,94,877 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అనుబంధ పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దుర్గాష్టమిని పురస్కరించుకుని చండీహోమం, మహిశాసురమర్దిని అష్టోత్తరం, లలితా సహస్రనామార్చన, పారాయణం, కుంకుమార్చన నిర్వహించారు. పర్వతవర్ధిని అమ్మవారు మహిశాసురమర్ధినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

తండాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 22 : రాష్ట్రంలో తండాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సమక్షంలో మండలంలోని బాడావత్‌తండాలో బిల్యానాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య హనుమాన్‌నాయక్‌తో పాటు 20కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే గిరిజనులు అభివృద్ధి చెందారన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో పాటు 10శాతం రిజర్వేషన్, బంజారా భవన్‌లు, గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నాయకులు కొండానాయక్, నవీన్‌నాయక్, సల్వాది సీతారామయ్య, కామంచికుంట తండా సర్పంచ్ సునీతాలాలూనాయక్, హఫీజ్‌ఖాన్, గ్రామశాఖ అధ్యక్షుడు కాంతారావు, ధరావత్ శ్రీను, మాన్యా, ధరావత్ బాలకృష్ణ పాల్గొన్నారు.

దేవరకొండ అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించాలి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- చిత్రియాల గ్రామ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, అక్టోబర్ 22 : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ప్రజలను కోరారు. పట్టణంలో ఆదివారం ఆయన సమక్షంలో చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన 40మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం కావాలని ప్రజల్లో ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులే లేరని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన సీఎం కేసీఆర్ ఉండాలని పలువురు కోరుతున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. పార్టీలో చేరిన వారు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేశ్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్‌కృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, రాజు, లక్ష్మీపతి, మున్నయ్య, పవన్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 22 : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో పలువురు చేరుతున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నరాపుల పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వల్లే దేశంలోనే మన రాష్ట్రం రోల్డ్ మోడల్‌గా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణను విస్మరించి అభివృద్ధిని అడ్డుకున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రమే ర్పడిన తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బక్కన్న, బాల మణి దేవదాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బెజవాడ సతీశ్, నాయకులు సోమారపు చంద్రయ్య, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- రామన్నపేట మండల నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

రామన్నపేట, అక్టోబర్ 22 : బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతున్నదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, బట్టె కృష్ణమూర్తి, యువ నాయకుడు గోదాసు ప్రవీణ్, పెండెం వేణుతో పాటు మరో 300మంది కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు ఆదివారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొండె నవీన్, ఉప్పల బుచ్చయ్య, సత్తయ్య, నర్ర ఆండాలు, కడారి మల్లేశం, జాల శేఖర్‌రెడ్డి, కాలేరు సత్తయ్య, పోత్కాని శ్రీను, జానిబాబా, పోత్కాని ప్రకాశ్, లవణం ఉపేందర్, అశోక్, భూపతి నరేందర్, బచ్చ లింగస్వామి, కడగంచి అయిలయ్య ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, మాజీ మండలాధ్యక్షుడు బందెల రాములు, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, కన్నెబోయిన బలరాం, ఉపసర్పంచ్ పొడిశేటి కిషన్, పోతరాజు శంకరయ్య, బొడ్డు వెంకటేశం, గర్దాసు విక్రం, బత్తుల వెంకటేశం, బాలగోని శివ, లవణం రాము, మన్సూర్ అలీ, ఎండీ.నాసర్, గోదాసు శివనారాయణ, బొడ్డు అల్లయ్య, ఈతాపుల క్రాంతి, కల్లూరి నరేశ్, జాడ అమరేందర్‌రెడ్డి, ఉపేందర్, సాయి పాల్గొన్నారు.

గట్టుప్పల్ : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ, అక్టోబర్ 22 : బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మేటి చందాపురం గ్రామ బీజేపీ సీనియర్ నాయకుడు గిరి యాదయ్య, సోమి యాదయ్య, చేపూరి యాదయ్య, బొల్లోజు బ్రహ్మచారి సహా పలువురు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు మునుగోడులో ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. మునుగోడులో భారీ మెజార్టీతో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్, నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు లపంగి భిక్షం, దొడ్డి శ్రీను పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండలంలో..

గట్టుప్పల్ : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో పలువురు చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బూత్ స్థాయి గ్రామ కమిటీ ముఖ్య కార్యకర్తలతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చండూరు, సంస్థాన్ నారాయణపురం మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి దాదాపుగా 35కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీటీసీలు గొరిగి సత్తయ్య, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.